ఆదర్శమూర్తి భక్త కనకదాసు

ప్రజాశక్తి కడప అర్బన్ : తత్వవేత్త, కవి, సంగీత కారుడు, స్వరకర్త అయిన భక్త కనక దాసు ఆదర్శ మూర్తి అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ లో జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భక్త కనకదాసు జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ భారతీయ తత్వవేత్త, కవి, సంగీతకారుడు, స్వరకర్త అయిన కనక దాసు కర్ణాటక సంగీతం కోసం ఎనలేని సేవ చేశారన్నారు. కర్ణాటకలో జన్మించిన ఆయన మంచి విద్యావంతులను జాన్ని అన్నిటిజాల్లో సూక్ష్మ పరిశీలన చేశారన్నారు. కురవ కులానికి చెందిన కనక దాసు కూడా అప్పట్లో కుల వివక్షతను ఎదుర్కొన్నారన్నారు. అంతకు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, భక్త కనకదాసు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కృష్ణయ్య, బిసి కార్పొరేషన్ ఇడి జయసింహా, ఉపాధి కల్పనాధికారి సురేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమయ్యేనా!

- పరిష్కార వేదికలో సమస్యల వెల్లువ
- రెవెన్యూ, దివ్యాంగ సమస్యలే అత్యధికం
- ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచని వైనం
- తొమ్మిదేళ్లుగా ఆన్‌లైన్ సమస్య పెండింగ్
- వెటర్నరీ రిక్రూట్‌మెంట్‌లో ఇష్టారాజ్యంపై ఫిర్యాదు

కలెక్టరేట్ వచ్చిన బాధితులు విజయలక్ష్మి, ఆదినారాయణ, శివ, శ్రీనివాసులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారమూ నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఆశించిన ప్రయోజనాన్ని నెరవేర్చడంలేదు. వికలాంగులు మొదలుకుని నిరుద్యోగులు, రైతులు, నిరుద్యోగులు సహా పలు డిపార్టుమెంట్లకు చెందిన పలువురి సమస్యలు పరిష్కారానికి నోచని పరిస్థితి నెలకొంది. దశాబ్దాల తరబడి పరిష్కారానికి నోచని నేపథ్యంలో తహశీల్దార్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసి వేలాది రూపాయలు ఖర్చు చేసుకుని తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్న దృశ్యాలు సర్వసాధారణంగా మారడం తెలిసింది.

జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమస్యలతో వెల్లువెత్తుతోంది. జిల్లాలోని 36 మండలాల పరిధిలో తలెత్తిన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. వేంపల్లి మండలం రాజీవ్‌నగర్ కాలనీ చెందిన కోడుమూరి రమణమ్మ అనే వికలాంగురాలు 30 ఏళ్లుగా సదరమ్ సర్టిఫికెట్ నుంచి వికలాంగ పింఛన్‌కు నోచుకోవడం లేదని వాపోయింది. వికలాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ కలెక్టరేట్‌లోని ప్రజాసమస్యల పరిష్కార వేదికను ఆశ్రయించింది. నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆమెను గమనించిన స్థానిక సిఐ ఓబులమ్మ పరిస్థితిని అడిగి తెలుసుకుని, సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవడం గమనార్హం.

కడప నగరంలోని మాసాపేటకు చెందిన పెద్దిరెడ్డి గోపి అనే యువకుడు 20 ఏళ్లుగా ట్రైసైకిల్‌కు నోచుకోవడం లేదు. గతంలో ఆయా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పలుమార్లు తిరిగినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లభించలేదని వాపోయారు. సోమవారం నాటి ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఆశ్రయించి, తమకు న్యాయం చేయాలని కోరారు. రాయచోటి-చాగలమర్రి జాతీయ రహదారి విస్తరణలో ప్రొద్దుటూరు మండలం నంగనూరుపల్లికి చెందిన చావలి గంగయ్య, మేకల ఆదినారాయణ రెండెకరాల పొలాన్ని కోల్పోయి నష్టపోయామని వాపోయారు. 50 ఏళ్లుగా ఏటివాలు భూములను సాగు చేసుకుంటున్నామని చెబుతున్నారు. భూమి శిస్తు చెల్లించడంతోపాటు బోర్లు వేసుకుని వేరుశనగ, వరి పంటలు పండించుకుంటున్నామని, పట్టా భూములు కూడా ఇవ్వకుండా పేదల భూములను స్వాధీనం చేసుకోవడం ఎంతవరకు సమంజసమని వాపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏళ్ల తరబడి రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఆన్‌లైన్ సమస్యలు మొదలుకుని భూముల ఆక్రమణలు, భూముల భాగపరిష్కారానికి నోచుకోవడం లేదు. బి.మఠం మండలం మల్లేపల్లికి చెందిన బత్తుల మహాలక్ష్మికి 236/2 సర్వేనంబర్‌లో 2.49 ఎకరాలను ఇతరుల ఆన్‌లైన్ చేయించుకుని తమ భూమిని చూపించడానికి తొమ్మిదేళ్ల వ్యవధిలో మూడు సార్లు గ్రీవెన్స్‌లను ఆశ్రయించినప్పటికీ ఎటువంటి ప్రయోజనమూ కలగలేదని వాపోయారు. మరోసారి భూమిని సర్వే చేసి భూమిని చూపించాలని కోరితే జిల్లా సర్వేయర్‌తో చేయించుకోవాలని చెబుతున్నారని వాపోయారు. 2023 డిసెంబర్ 31న జిల్లా వెటర్నరీ శాఖ 210 ఎహెచ్ఎ పోస్టుల రిక్రూట్‌మెంట్ నిర్వహించింది. 2024 జనవరి 22, 23వ తేదీల్లో మెరిట్ లిస్టు ఆధారంగా 137 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. వీటిని భర్తీ చేసిన అనంతరం మిగిలిన పోస్టులను తదుపరి మెరిట్ ఆధారంగా భర్తీ చేయాల్సి ఉంది. జిఒ ప్రక్రియను పాటించకుండా మొదటి మెరిట్ లిస్టును పక్కనబెట్టి, మిగిలిన పోస్టులను భర్తీ చేయడంతో తమకు అన్యాయం చోటుచేసుకుందని పెద్దముడియం మండలం బోడితిప్పనపాడుకు చెందిన ఆర్.శ్రీనివాసులు వాపోయారు. తనతో సహా మరో నలుగురికి అన్యాయం జరిగిందని డిఆర్ఒ విశ్వేశ్వర రాయుడు ఎదుట బోరున విలపిస్తూ న్యాయం చేయాలని అభ్యర్థించడం గమనార్హం.

108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న మనోహర్

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో పనిచేస్తున్న 108 అంబులెన్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట 108 సర్వీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం, అధికారులకు వినతి పత్రాలు అందజేసామని పేర్కొన్నారు. శాంతియుత ఆందోళనలకు స్పందించకపోవడం బాధాకరమని తెలిపారు. ప్రభుత్వం సమస్య పరిష్కారానికి కృషి చేయకపోతే ఈనెల 25న సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. ప్రజలకు కలిగే అసౌకర్యానికి యాజమాన్యం, ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని పేర్కొన్నారు. 108 సర్వీసులను ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇందులో పని చేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలిపారు. 8 గంటల పని దినం అమలు చేయాలన్నారు. ప్రభుత్వ నియామకాల్లో వీరికి వెయిటేజీ మార్కులు ఇవ్వాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఇంటి నియామకాల్లో 108 పనిచేస్తున్న వారితో భర్తీ చేయాలని కోరారు. జీవో నంబరు 49ని అనుసరించి నెలకు రూ.4వేల చెల్లింపును పునరుద్ధరించాలని పేర్కొన్నారు. సహజ, ప్రమాదంలో మరణించిన ఉద్యోగి కుటుంబానికి రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా అందించాలని పేర్కొన్నారు. శాశ్వత భవనాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రస్తుతం నిర్వహణ సంస్థ నుంచి రావాల్సిన బకాయిలను ప్రభుత్వమే బాధ్యత తీసుకుని చెల్లించేలా చూడాలని చెప్పారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రారెడ్డి, వెంకటసుబ్బయ్య, 108 కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రెడ్డప్ప రడ్డి, ప్రధాన కార్యదర్శి సుమంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ జి.వి.శివారెడ్డి, కోశాధికారి జి.రామకృష్ణ, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్య మునిరెడ్డి, సుబ్రహ్మణ్యం, బైప్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, విశ్వరూప్ ఆచారి, కె.సి.బాబు, పెంచల బాబు, జీవరత్నం, శ్రీనివాసులు రెడ్డి, త్రిలోక్ నాథ్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులు ఒక భాగమే

కేంద్ర మంత్రి బి.ఎల్.వర్మ
ఉపకరణాలు పంపిణీ చేసిన కలెక్టర్, ప్రభుత్వ విప్

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

లబ్ధిదారుడికి పరికరం అందజేస్తున్న కలెక్టర్, ప్రభుత్వ విప్

సామాన్య జనంలో విభిన్న ప్రతిభావంతులు కూడా అని, వారికి పునరావాస సేవలతో పాటు సాధికారత కోసం పాటు పడుతోందని కేంద్ర ప్రభుత్వం పాటుపడుతోందని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి బి.ఎల్. వర్మ పేర్కొన్నారు. సామాజిక్ అధికారిత శివిర్ కార్యక్రమంలో భాగంగా సోమవారం జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రంలోని నానుబాల ఎల్లప్ప ఫంక్షన్ హాలులో ఎడిఐపి ప్రత్యేక పథకం ద్వారా అలింకో సంస్థ సౌజన్యంతో నాణ్యమైన ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానిక అతిథులుగా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్ సి. ఆదినారాయణ రెడ్డి, వర్చువల్ ద్వారా కేంద్ర మంత్రి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక సాధికారిత శివిర్‌కి విచ్చేసిన మీ అందరితో మాట్లాడడం చాలా ఆనందంగా ఉందన్నారు. మూడేళ్ళ కిందట వైఎస్ఆర్ కడప జిల్లా యంత్రాంగం సహకారంతో విభిన్న ప్రతిభావంతుల అవసరాన్ని గుర్తించి ఉపకరణాలను అందిస్తున్నామని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ కృత్రిమ అవయవ పరికరాలు, సహాయక ఉపకరణాలను అందించ బృహత్తర కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం శ్రీకారం చుట్టిందన్నారు. ఒక మంచి ఆలోచనకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యరూపమే అలింకో సంస్థ అన్నారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఏ ఒక్కరూ కూడా అసంతృప్తిగా జీవితం గడపకూడదనేదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశం విభిన్న ప్రతిభావుంతుల పాలిట గొప్ప వరం అన్నారు. కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి, అలింకో డిప్యూటీ జీఎం సంజయ్ సింగ్, కడప ఆర్‌డిఒ ఎ. సాయిశ్రీ, డిఇఒ మీనాక్షి, వికలాంగుల శాఖ డి కృష్ణ కిషోర్, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు, లబ్ధిదారులు హాజరయ్యారు.

వివేకా పిఎ కృష్ణారెడ్డి ఇంటికి పోలీసులు

- వాంగ్మూలం రికార్డు చేసిన డిఎస్‌పి

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి పిఎ కృష్ణారెడ్డి ఇంటికి సోమవారం పోలీసులు వెళ్లారు. పులివెందుల డిఎస్‌పి మురళీ నాయక్ సమక్షంలో ఆయన వాగ్మూలం రికార్డు చేశారు. వివేకా హత్య కేసుకు సంబంధించి అప్పటి సిబిఐ విచారణ అధికారి రామ్‌సింగ్ వివేకా పిఎ వెంకట కృష్ణారెడ్డిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి వారు చెప్పిన పేర్లను చెప్పాలని బలవంతం చేశారని ఈ విషయమై వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, సిబిఐ అధికారి రామ్‌సింగ్‌లపై కృష్ణారెడ్డి 2022లో పులివెందుల కోర్టులో ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆ ఫిర్యాదులను తీసున్న కోర్టు వారిపై కేసు నమోదు చేయాలని పులివెందుల పోలీసులకు కోర్టు ఆదేశాలు ఇచ్చింది. కోర్టు ఆదేశాలతో పోలీసులు గత ఏడాది డిసెంబర్ 15వ తేదీన వారిపై కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి సోమవారం డిఎస్‌పి కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లి న్యాయవాదుల సమక్షంలో వాగ్మూలం రికార్డ్ చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ 643/2023 కేసుకు సంబంధించి గతంలో పనిచేసిన డిఎస్‌పిలు కోర్టు ఆదేశాల ప్రకారం నివేదికలు సమర్పించారని తెలిపారు. మళ్ళీ కోర్టు కొన్ని ప్రశ్నలను లేవనెత్తడంతో వాటికి సమాచారం కోసం కృష్ణారెడ్డిని అడిగామని, సానుకూలంగా ఆయన సమాధానం చెప్పారని తెలిపారు. ఈ రికార్డులను కోర్టుకు సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ సిఐ జీవన్ గంగానాథ్ బాబు, వైసిపి లీగల్ అడ్వైజర్ ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

కృష్ణారెడ్డితో వాంగ్మూలం రికార్డు చేస్తున్న డిఎస్‌పి

ఉన్నత పాఠశాలల పని వేళల పెంపు వద్దు

ప్రజాశక్తి- కడప అర్బన్

మాట్లాడుతున్న మేకల శివార్జున

ఉన్నత పాఠశాలల పని వేళలు పెంపు ఉపసంహరించుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శివార్జున కోరారు. సోమవారం సంఘం కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనివేళలను పెంచడం మంచిది కాదన్నారు. ప్రస్తుత పనివేళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేవని, మార్పులు చేయవద్దని కోరారు. పనివేళలను పెంచడం వల్ల విద్యార్థుల మానసిక బలంపై, మానసిక స్థితిపై ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. విద్యావ్యవస్థలోని సమస్యలను పరిష్కరించకుండా, సమస్యలను సృష్టించడం మంచిది కాదని చెప్పారు. ఏదైనా మార్పులు చేర్పులు చేయాలనుకుంటే సంఘాలతో మంచి చెడులను చర్చించి తర్వాత నిర్ణయాలు తీసుకుంటే సమస్యలు ఉండవని పేర్కొన్నారు. విద్యార్థుల మానసిక స్థితిని, బలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం జరిగే పనివేళలను కొనసాగించాలని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పి.శేషగిరిరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.సుదర్శన్ బాబు, మేంద్రగుత్తి గంగరాజు, జిల్లా కార్యదర్శి రాజ బాబు పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కడప అర్బన్ : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఇపిఎఫ్ పెన్షనర్‌లకు కనీస పెన్షన్ రూ. 9వేలు ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పిఎఫ్ కార్యాలం ఎదుకు పెన్షనర్‌లు విద్రోహ దినం పాటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఇపిఎస్ పెన్షనర్లకు పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని తెలిపారు. ఇవాళ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి అన్ని వర్గాల ప్రజలపై భారాలు మోపుతున్నాయని నిత్యాసర వస్తువులు ధరలు మొదలుకుని గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో పెన్షనర్స్‌కు వెయ్యి రూపాయలు పెన్షన్ ఇస్తే ఏ రకంగా బతుకుతారని ప్రశ్నించారు. ధరలు పెంచిన ప్రభుత్వం పెన్షన్ పెంచాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో వామపక్ష కార్మిక సంఘాల నాయకుల శ్రీనివాసులు రెడ్డి, మనోహర్, నాగ సుబ్బారెడ్డి, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ నాయకులు కళ్యా సుధాకర్, విద్యుత్ కార్మిక సంఘం నాయకులు సుదర్శన్ రెడ్డి, యు టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజు, డిసిసి పెన్షనర్స్ బ్రహ్మాం, జువారి సిమెంట్ ఫ్యాక్టరీ నాయకులు బయన్న, ఆల్విన్ పెన్షనర్స్ కార్మిక సంఘం నాయకులు సాంబశివారెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి హరిచంద్ర రెడ్డి, పులివెందుల పాపిరెడ్డి, వెంకటేశ్వర్లు, బాలబాయన్న పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రామకృష్ణారెడ్డి

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అట్లూరు

మండల తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు ఇస్తున్న సమస్యలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అట్లూరు తహశీల్దార్ సుబ్బ లక్ష్మమ్మ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత విఆర్‌ఒలకు పంపారు. ప్రజావేది కార్యక్రమంలో ఎంఇఒ విలియం రాజు, ఎఒ రామకృష్ణయ్య, డిప్యూటీ తహశీల్దార్ శిరీష, ఆర్ఐ వెంకటరమణ, విఆర్‌ఒలు నాని, దొరబాబు, దస్తగిరి, సుబ్బన్న, వెంకట సుబ్బమ్మ, జూనియర్ అసిస్టెంట్ వేణు, బండయ్య పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో ప్రజలు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అదనపు ఎస్‌పి కె. ప్రకాష్ బాబు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం, పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' నిర్వహించారు. ఫిర్యాదు దారులతో ఎఎస్‌పి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

20న డయల్ యువర్ ఆర్ఎం

ప్రజాశక్తి - కడప అర్బన్ : ఆర్‌టిసి సమస్యలపై డయల్ యువర్ ఎపిఆర్‌టిసి ఆర్ఎం పి.గోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రయాణికులు సమస్యలు, సూచనలు, సలహాలు 9959225848 నంబరుకు ఫోన్, వాట్సప్ చేయాలని తెలిపారు. అవకాశాన్ని ప్రయాణికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

వక్తృత్వ, చిత్రలేఖన పోటీలకు విశేష స్పందన

ప్రజాశక్తి - కడప అర్బన్

పోటీ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ చిత్రలేఖన పోటీలకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్‌లో 8,9,10 వ తరగతి విద్యార్థులకు 'చదవడం. .చూడడం' అనే అంశం, ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు 'మత్తు పదార్థాలు- సమాజంపై వాటి దుష్ప్రభావం' అనే అంశం పై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఆర్.కీర్తి కుమార్, జి.సమీర్‌బాష న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా వైవీయూ ఫైన్ ఆర్ట్స్ ప్రొఫెసర్ చదలవాడ వెంకటేష్ పోటీలకు హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ చదలవాడ వెంకటేష్‌ని శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్రహ్మణ్యం, గ్రంథాలయ సంస్థ సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాసాచార్, మనోహర్ పాల్గొన్నారు.

కడపలో రామ్‌చరణ్ సందడి

పెద్ద దర్గా సందర్శన
సాదరంగా ఆహ్వానించిన దర్గా కమిటీ సభ్యులు
పూల చాదర్‌ను సమర్పించిన రామ్‌చరణ్
విజయదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు

పెద్ద దర్గాలో ప్రార్థనలు చేస్తున్న రామ్‌చరణ్, దర్శకుడు బుచ్చిబాబు

ప్రజాశక్తి - కడప అర్బన్

కడప నగరంలో సోమవారం గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ సందడి చేశారు. పెద్దదర్గా సందర్శనలో భాగంగా ఆయన కడపకు విచ్చేశారు. రామ్‌చరణ్ వస్తారనే వార్త తెలియగానే కడప ఎయిర్‌పోర్టు వద్ద అభిమానులు, ప్రజలు గుమ్మిగూడారు. బేగంపేట నుంచి కడప ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో వచ్చిన రామ్‌చరణ్ రాత్రి పెద్దదర్గాను సందర్శించారు. దర్గా కమిటీ నిర్వాహకులు ఆయనకు సాదరంగా ఆహ్వానం పలికారు. పీఠాధిపతి ఆరిఫుల్లా హుసేని స్వాగతం పలికారు. దర్గాలో పూల చాదర్ సమర్పించారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పీఠాధిపతి దర్గా విశిష్టితను రామ్‌చరణ్‌కు వివరించారు. ఆయనతోపాటు దర్శకుడు బుచ్చిబాబు ప్రార్థనలు చేశారు. అభిమాన హీరోను చూసేందుకు ప్రజలు అధిక సంఖ్యలో దర్గాకు చేరుకున్నారు. పోలీసు బందోబస్తు నడుమ రామ్ చరణ్ పర్యటన కొనసాగింది.

విజయదుర్గ ఆలయంలో ప్రత్యేక పూజలు

రామ్ చరణ్ ముందుగా శ్రీ విజయ దుర్గా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహకులు దుర్గాప్రసాద్ స్వాగతం పలికారు. అక్కడి నుంచి పెద్ద దర్గా కు బయలుదేరి వెళ్లారు. ముందుగా ఎయిర్‌పోర్టు నుంచి అభిమానులు బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు. దారి వెంబడి అభిమానులుబాణా సంచా పేల్చి, పూల వర్షం కురిపించారు. ఆయనతోపాటు ప్రముఖ దర్శకుడు బుచ్చిబాబు వచ్చారు. రామ్‌చరణ్ చూడడానికి ఆలయ ప్రాంగణానికి అభిమాలు, ప్రజలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.

విజయదుర్గా దేవి ఆలయంలో పూజలందుకుంటున్న రామ్‌చరణ్

గురువులను సన్మానిస్తున్న విసి కృష్ణారెడ్డి

ఆదర్శ గురువులకు వైవీయూ సత్కారం

ప్రజాశక్తి- కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం ఆచార్యులు ఎల్. వీరాంజనేయరెడ్డి (మైక్రోబయాలజీ),ఎం. అనిత(ఎకనామిక్స్), విజయభారతి (కామర్స్)ను విసి ఆచార్య కె. కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఆచార్యులు ప్రొఫెసర్ ఎస్.రఘునాథరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ ఘనంగా సత్కరించారు. వైవీయూలో జరిగిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతల అభినందన కార్యక్రమంలో విసి మాట్లాడుతూ అవార్డు గ్రహీతలైన ఎల్వీ రెడ్డి దేశంలోని టాప్ 2 సైంటిస్టులలో ఒకరిని, డిఎస్‌సి, ఫిస్ట్, యుజిసి ప్రాజెక్టులు పొంది పరిశోధనల్లో ముందుకు వెళుతున్నారని అభినందించారు. ప్రొఫెసర్ అనిత సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి కావడం చేత సహజంగానే పరిశోధనలో ముందున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.

డ్వామా పీడీగా బి.ఆదిశేషారెడ్డి

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

డ్వామా పీడీగా బి.ఆదిశేషారెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాత్రి జీవోను జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా వెయిటింగ్‌లో ఉన్న పలువురు డిఎల్‌డిఒను బదిలీలు చేసింది. ఇదిలావుండగా వైసిపి ప్రభుత్వ హయంలో ప్రాజెక్టు డైరెక్టర్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ యధుభూషణ్ రెడ్డి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే అనంతరం ఆగ్రోస్‌కు చెందిన జిల్లా స్థాయి అధికారి విజయకుమార్ విధులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

'ఆశాల'కు అదనపు పనిభారం ఆపాలి : సిఐటియు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఆశావర్కర్ల చేత అదనపు పనులు చేయించరాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. సోమవారం ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ధర్నా నిర్వహించారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఆశా వర్కర్ల మీద కింది స్థాయి అధికారుల వేధింపులు తీవ్రం కావడం వెనుక జిల్లా వైద్యాధికారుల అలసత్వం నిర్లక్ష్యమమేనన్నారు. సిటిఎం పిహెచ్‌సిలో ఆశాలకు జనరల్ ఓపి డ్యూటీ వేసి వేధిస్తున్నారని, చేయలేమన్న వర్కర్లను డ్యూటీ మానెయ్యమని లేదా విధుల నుండి తొలగిస్తామంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అదనపు పనులు చేయిస్తున్నారని తెలిపారు. మిషన్ ఇంద్ర ధనస్సు, హౌస్‌హోల్డ్ సర్వే సంబంధించిన పార్మెట్స్ ఇవ్వకుండా ఆశాల చేత జిరాక్స్ ఖర్చు చేయిస్తున్నారని వాపోయారు. రికార్డ్స్ ప్రభుత్వం సరఫరా చేయలేదని ఒక్కో ఆశా రూ.1500 నుండి రూ. 2300 వరకు ఖర్చు చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మీటింగ్‌లకు హాజరయ్యే ఆశాలకు జిరాక్స్ ఖర్చులు అధికమవుతున్నాయని, వచ్చే వేతనం చాలాడం లేదని వాపోయారు. ఇక జీవనం ఏ విధంగా నెగ్గుకురావాలో ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం. జయమ్మ, యస్. మెహరాజున్నీసా మాట్లాడుతూ గత సమ్మె సందర్భంగా వైసిపి ప్రభుత్వం ఆశాలకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ రూ.60 వేలు, మెటర్నిటీ లీవులు, సంక్షేమ పథకాల అమలు, చనిపోతే మట్టి ఖర్చులకు రూ.20 వేలు వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంపు వంటి అంశాలు కచ్చితంగా అమలు చేస్తామని మినిట్స్ పొందు పరిచారని చెప్పారు. తరువాత అధికారంలోకి వచ్చిన టిడిపి వెంటనే జిఒలు విడుదల చేసి అమలు చేయాలని కోరారు. నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలని టిఎ, డిఎలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరుకు వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా వైద్యాధికారి కొండయ్యతో ఆశాల సమస్యలపై జాయింట్ మీటింగ్ ఏర్పాటుకు ఆదేశించారు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. అనంతరం ఆశాలు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లావణ్య, రమా మణి, గాయత్రి, సుధా మణి,చెంగమ్మ,ఓబుళమ్మ, గంగాదేవి, రాములమ్మ, శ్యామల, నందిని, చంద్రకళ మంజుల ఆశావర్కర్లు పాల్గొన్నారు.

చాపాడులో వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - చాపాడు

చాపాడు శాఖ గ్రంథాలయంలో సోమవారం గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక ఉర్దూ హైస్కూల్లో 6 వతరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి జె శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు పోటీలను నిర్వహించి వారోత్సవాలలో చివరి రోజున బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. గ్రంథాలయ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉర్దూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మైదుకూరులో..** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మైదుకూరు శాఖ గ్రంథాలయంలో సోమవారం మైదుకూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి శ్రీనివాసరావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** మండలంలోని సింహాద్రిపురం, కోరగుంటపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు గ్రంథాలయ శాఖ అధికారులు గంగాదేవి, శేఖర్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేంపల్లె : చిత్రలేఖనం చూపుతున్న విద్యార్థులు

వేంపల్లె : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చింది. పుస్తక పఠనం, సామర్థ్యాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చెరుకూరి యోగానందం జనేయులు తెలిపారు. కార్యక్రమంలో బాలుర పాఠశాల హెచ్ఎం శివ మునెమ్మ, గ్రంథాలయ అధికారి వనజా కుమారి, అధ్యాపకులు బాలకొండ గంగాధర్, నాగలక్ష్మీదేవి, శ్రీనివాసులు, రేష్మ, సురేష్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయలసీమ ఆత్మాభిమానానికి ప్రతీక

ప్రజాశక్తి - వేంపల్లె

మాట్లాడుతున్న తులసిరెడ్డి

రాయలసీమ ఆత్మాభిమానానికి, ఆత్మ గౌరవానికి, రాజసానికి ప్రతీక అని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 1928 నవంబరు 18న నంద్యాలలో కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఆంధ్ర మహా సభలో దత్త మండలం బదులు రాయలసీమ అని ఈ ప్రాంతానికి పేరు పెట్టారన్నారు. రాయలసీమనా నామకరణం చేసి ఇప్పటికి 96 ఏళ్లయిందన్నారు. వర్షపాతం తక్కువతో దొక్కల కరువు, గంజి కరువు వంటివి వచ్చినందున రాయలసీమ వెనుకబడ్డ ప్రాంతంగా తయారైందన్నారు. రాయలసీమ వెనుకబాటు తనాన్ని పోగొట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రాయలసీమకు బిజెపి ఒక శనిగ్రహంగా, టిడిపి, వైసిపి రాహుకేతువులుగా దాపురించాయని తులసిరెడ్డి విమర్శించారు. రాయలసీమలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వేరే చోటికి తరలించవద్దని సూచించారు. రాయలసీమకు అదనపు చేయూత ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, ఉత్తన్న, ఐద్రి, వెంకటేష్, బాలం సుబ్బ రాయుడు, రవి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరణ

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల నుంచి వినతులను స్వీకరించనున్నట్లు తహశీల్దార్ మహబూబ్ బాషా తెలిపారు. ప్రజలు తమ సమస్యలను ఫిర్యాదుల ద్వారా సమర్పించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రాలకు వెళ్లిన అవసరం లేదన్నారు. మండల కేంద్రాల్లో కూడా ప్రజల నుంచి వినతులను స్వీకరించి వాటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులు చొరవ చూపుతారని తహశీల్దార్ తెలిపారు.

క్రైం కార్నర్

గురజాలలో పోక్సో కేసు నమోదు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని గురజాలలో యువతిపై అత్యాచార యత్నం సంఘటన నేపథ్యంలో పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తులసి నాగప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గురజాల గ్రామానికి చెందిన ఓ యువతిపై ఆదివారం సాయంత్రం ఓ వ్యక్తి అత్యాచార యత్నం చేశారన్నారు. ఆ యువతి గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి ఆ వ్యక్తిని పోలీసులకు అప్పగించారు. యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE II ADDL., JUNIOR CIVIL JUDGE, KADAPA.

O.S.No. 1037/2023

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Kadapa Police Line Branch, Kadapa. **... Plaintiff**

Vs

1) Karanam Lakshman Rao, S/o. K. Nageswara Rao, Hindu, aged about 33 years, Business, residing at D.No. 3/1321, Co-operative Colony, Kadapa city. Now working at Sales Officer in Toyota Car Showroom, Madras Road, Kadapa city.

2) Shaik Aisha Parveen, W/o. S.Riyaz Basha, Muslim, aged about 35 years, Business, residing at D.No. 3/1881-1A, Raja Reddy Street, Kadapa city. **... Defendants**

NOTICE TO DEFENDANTS

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants to appear on 21-11-2024 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//

B. SYAM SUNDER

Advocate for Plaintiff,

KADAPA.

మహారాజశ్రీ గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, కడప

OS No. 570/2024

Canara Bank, Represented by its Manager, Main Branch-II, Kadapa City & District. **...వాది**

Vs

1. S. Fathima Bee, W/o. Sk. Mohammed Khaleelulla, Muslim, age 36 Years, Business, resident of D.No. 18/420, Akula Street, Kadapa City, Mob: 8466973174

2. C. Narasimhulu, S/o. Late C. Venkatapathi, Hindu, age 45 Years, Business, resident of D.No. 38/1283, Sagar Nagar, Ramanjaneyapuram, Kadapa City, Kadapa District.

...ప్రతివాది నెంబరు 1&2

ప్రతివాదులకు సమన్లు

ఇందుమూలంగా మీకు తెలియజేయడమేమనగా, పై దావా మీ హాజరు కొరకు 09.12.2024వ తేదీన ఉదయం గం. 10.30 ని.లకి పై తెలిపిన కోర్ట్ నందు వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ హాజరయ్యి, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమునందు కేసు తీర్మానించబడును.

//By Order of the Court//

కె. వెంకట సుబ్బయ్య, B.A., B.L.

వాది తరపు న్యాయవాది,

సెల్: 9704890225.

అధ్వానం.. గ్రామీణ రహదారులు

- జీవనదిని తలపిస్తున్న దిగువ కల్వటాల ప్రధాన దారి

ప్రజాశక్తి - పెద్దముడియం

మండలంలోని దిగువ కల్వటాల గ్రామ ప్రధాన రహదారి మురుగు నీటితో జీవనదిని తలపిస్తోంది. ఈ దారిన ఏడాది పొడవునా మురుగ ునీరు పారుతూనే ఉంటుంది. ఈ దారి గ్రామానికి ఇది ప్రధాన రహ దారి కావడంతో వాహన దారులు, స్థానికులు తీవ్ర అసౌకర్యానికి గురవు తు న్నారు. ప్రధాన రహదారి నుంచి విద్యా ర్థులు, రైతులు, అవసరాల రీత్యా బయటకు వెళ్లేవారు తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. వాహ నాలు వెళ్లే సమయంలో బురదతో కూడిన మురుగు మీద పడు తోందని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. గ్రామంలో డ్రయినేజీ సౌకర్యంలేకపోవడంతో ఇళ్లలోని వ్యర్థ నీరంతా ఇలా రోడ్డుపై పారుతోందని పలువురు పేర్కొంటున్నారు. దీనికి తోడు చిన్నపాటి వర్షానికే ఈ దారి గోదారిలా నిత్యం పారుతూ ఉంటుంది. వాహన దారులతోపాటు పాదచారులు కూడా నరకయాతన పడు తున్నారు. ప్రభుత్వాలు మారిన తమ ఊరి దారి తీరు మారలేదని ప్రజలు వాపోతున్నారు. వ్యర్థాలతో కూడిన మురుగు నీరు పారే ఈ రోడ్డు గుండా వెళ్లాలంటే ముక్కు మూసు కోవాలని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కొత్త రోడ్డు నిర్మించి డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నరకాన్ని తలపిస్తున్న ఇ.కొత్తపల్లి రోడ్డు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్



తమ గ్రామ రోడ్డు నరకాన్ని తలపిస్తోందని ఇ.కొత్తపల్లి ప్రజలు వాపోతున్నారు. పులివెందుల మున్సిపాలిటీకి 7కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామానికి రెండువైపులా రోడ్లు దెబ్బతిన్నాయి. దీంతో ఆ గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిపై ఇలా పెద్ద పెద్ద గుంతలు ఉండడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. లింగాల మండలంలోని పలు గ్రామాలు, పులివెందుల మండలంలోని పలు గ్రామాలు ఈ దారి గుండా మోటు న్నూతన పల్లి వయా కణంపల్లి వద్ద ఉన్న బెంగళూరు హైవే వద్దకు వెళ్లేందుకు చాలా వీలుగా ఉంటుంది. ఈ ప్రాంతం నుంచి అరట, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కదిరి, బెంగళూరు వంటి ప్రాంతాలకు జీపుల ద్వారా ఎగుమతి చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రజలకు, వ్యాపారులకు, వాహన దారులకు రోడ్డు చాలా ఇబ్బంది కరంగా తయారైంది. పట్టించుకునే నాథుడే కరువయ్యాడని గామస్తులు వాపోతున్నారు. మండలంలో మేజర్ పంచాయతీ అయినా ఈ గ్రామ పరిస్థితి ఇలా ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి ఎలా ఉంటుందోనని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ గ్రామంలో రాజకీయ నాయకులు ఎక్కువగానే ఉన్నా.. దీని గురించి మాత్రం పట్టించుకునేవారు లేరని స్థానికులు ఆరోపి స్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికుల కోరుతున్నారు.

వాటర్ ప్లాంట్‌ను శుద్ధి చేయాలి : సిపిఎం

కుళాయిని చూపిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

పాత బస్టాండ్‌లోని మున్సిపల్ మస్టర్ పాయింట్ వద్ద ఉన్న ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను శుద్ధి చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జి.ఏసుదాసు కోరారు. సోమవారం స్థానిక మస్టర్ పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ 2017 జూన్ 3న ఎస్ఎఫ్‌సి నిధులతో అప్పటి మున్సిపల్ అధికారులు ప్రజల దాహార్తి తీర్చడానికి పాత బస్టాండ్‌లో ఫిల్టర్ వాటర్ సదుపాయాలు కల్పించారన్నారు. ఇక్కడ గతంలో ఫిల్టర్ వాటర్ శుద్ధి చేయడానికి మున్సిపల్ కార్యాలయం నుంచి ఒక వ్యక్తి నియమిం చేవారన్నారు. ప్రస్తుతం ఈ వాటర్ ప్లాంట్‌ను శుద్ధి చేయక రెండుమూడేళుకావస్తోం దన్నారు. ఈ నీటిని చాలామంది ప్రజలు బస్సు ఎక్కేవారు, వ్యాపా రస్తులు, ఆటో వర్కర్స్, తోపుడు బండ్లువారు నిత్యం ఉపయోగిస్తూ వస్తున్నా రన్నారు. వేసవిలో ప్రజలకు, ప్రయాణికులకు అందరికీ ఇక్కడ ఫిల్టర్ వాటర్‌ను చల్లని నీటితో దాహం తీర్చుకునేవారన్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కువగా దుర్వాసన రావడం, ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌ను శుద్ధి చేయక పోవడంతో తాగ లేకపోతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే చొరవ చూపి వాటర్ ప్లాంట్‌ను శుద్ధిచేసి ప్రజల దాహార్తి తీర్చాలని కోరుతున్నామన్నారు. సిపిఎం నాయ కులు వై అబ్రహం, ప్రభాకర్, నాగరాజు, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలకు నిధులు మంజూరు

ప్రజాశక్తి - వేంపల్లె

అర్హులైన పేద ప్రజలు అందరూ ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని ఎంపిడిఒ కుళాయమ్మ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సభా భవనంలో సోమవారం ఇళ్ల నిర్మాణాలపై సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలు ఇంటి నిర్మాణాలు చేసుకొనేందుకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. లబ్ధిదారులు ఆయా సచివాలయాల్లో ఇంటి యాజమాని ఆధార్ కార్డు తీసుకెళ్లి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం చేసుకొనే సమయంలో సొంత స్థలమా, ప్రభుత్వం ఇచ్చిన స్థలమా అనేది కూడా దరఖాస్తులో పొందుపరచాలని కోరారు. టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి ఆర్థిక భారం అయినప్పటికీ ఇల్లులేని పేదలకు సొంత ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుందన్నారు. లబ్ధిదారులు రూ.2.50 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైనవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో టిడిపి నాయకులు వీరబద్ర, మడక శ్రీనివాసులు, గోగుల మారుతి, వెల్డింగ్ బాషా, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ కుళాయమ్మ

ఛాంపియన్ షిప్‌తో వాల్మీకిపురం గురుకుల కళాశాల క్రీడాకారులు

ముగిసిన క్రీడా పోటీలు

ప్రజాశక్తి - లింగాల

మండలంలోని ఇప్పట్ల గ్రామ పరిసరాల్లో ఉన్న బాలయోగి బాలికల గురుకుల పాఠశాల మైదానంలో నాలుగు రోజులుగా కొనసాగిన జోన్4 స్థాయి క్రీడా పోటీలు సోమ వారం ముగిశాయి. కడప, చిత్తూరు, అనంత పురం, కర్నూల్ జిల్లాల నుంచి 800 క్రీడా కారులు గెలుపు కోసం పోటాపోటీగా అడారు. వాలీబాల్, త్రోబాల్, కోకో, కబడ్డీ, చెస్, క్యారంస్ వంటి క్రీడా పోటీల్లో ప్రతిభ చూపారు. గెలు పొందిన క్రీడాకారులు పశ్చిమ గోదావరి జిల్లా పెద్దవేగి అంబేద్కర్ గురుకులాల కళాశాలలో ఈనెల 28, 29, 30 తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని జోనల్‌గేమ్ ఇన్‌ఛార్జి ఉదయశ్రీ తెలిపారు. విజేతలకు బహుమతులు అంద జేశారు. ప్రిన్సిపల్ సత్యవతమ్మ, తహశీ ల్దారు ఈశ్వరయ్య, ఎంఇఒ-2 రామకృష్ణ, డిసిఒలు పాల్గొన్నారు.

జిల్లాకు సబ్ జూనియర్ ఛాంపియన్‌షిప్ కిరీటం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరుకు చెందిన 'విన్ తైక్వాండో అకాడమీ' విద్యార్థులు ఈనెల 15 నుండి 17 వరకు ప్రకాశం జిల్లా కందుకూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ తేక్వాండో ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ క్రమంలో కె.సత్యభామ, ఈశ్వరితేజ, శ్యామ్, ముధున్ గోల్డ్‌మెడల్స్.. జితేంద్ర, నిహాల్, మోగి, మోక్షలిత, అల్వినా సహస్ర క్యాంస పతకాలు సాధించారు. గోల్డ్ మెడల్ విజేతలు నవంబర్ 29 నుండి హర్యానాలో జరుగనున్న సబ్‌జూనియర్ నేషనల్ గేమ్స్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు శిక్షకులు తెలిపారు. శిక్షకులు కమల్, రాజేష్, సంతోష్, యూత్ తేక్వాండో సీనియర్స్ భగత్, బాలు, రామో, ఏపిఎస్‌పిడిసిఎల్ బిసి అధ్యక్షుడు మురళీమోహన్ విద్యార్థులను అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - లింగాల

తమకు ఉద్యోగ విరమణ 60ఏళ్ల నుంచి 62ఏళ్లకు పెంచాలని కోరుతూ ఆశా కార్యకర్తలు సోమవారం స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి సుభాషిణికి వినతిపత్రమిచ్చారు. ఆ మేరకు ప్రభుత్వం జిఒ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తల అధ్యక్షురాలు సుమధ, కోశాధికారి లలిత, సునంద, శివ నారాయణమ్మ పాల్గొన్నారు.

25 నుంచి 108 సిబ్బంది సమ్మెబాట

ప్రజాశక్తి - తొండూరు

తమ సమస్యల పరిష్కారం కోసం 108 ఉద్యోగులు ఈనెల 25నుంచి పోరుబాట పట్టాలని నిర్ణయించుకున్నారు. ఆ మేరకు వారు సోమవారం తహశీల్దార్ బి.రామచంద్రుడుకి వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైనా 108 ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోలేదన్నారు. దీనికితోడు కాంట్రాక్ట్ సంస్థను మార్చి మరింత గందరగోళానికి గురిచేసిందన్నారు. ఈ తప్పనిసరి పరిస్థితుల్లో తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సిద్ధమయ్యామన్నారు. కార్యక్రమంలో భూమిరెడ్డి గిరిధర్‌రెడ్డి, గోవర్ధన్, రామాంజనేయ రెడ్డి, సలీమ్ పాల్గొన్నారు.

ఉచిత మినుములు పంపిణీ

ముద్దనూరు : మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్ చింతా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి రైతులకు ఉచిత మినుములు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ విబియన్ 8 రకం మినుము విత్తనాలు 79 మంది రైతులకు డి క్రిష్ యాప్ ద్వారా బయోమెట్రిక్ పద్ధతిలో ఉచితంగా అందజేసినట్లు చెప్పారు. ఈ రకం విత్తనాలు చీడపీడలను తట్టుకుంటాయన్నారు.

ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తాం

వేంపల్లె : ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపిస్తామని టిడిపి జిల్లా కార్యదర్శి ఎస్పీ జయరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఆయనకు మహిళలు, ఆయా ప్రాంతాల ప్రజలు సమస్యలను విన్నవించారు. అనంతరం జయ రామిరెడ్డి స్పందిస్తూ సకాలంలో సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో చర్చించను న్నట్లు తెలిపారు. అధికారులు ప్రజల దర ఖాస్తులను పరిశీలించి త్వరితగతిన సమస్యలకు పరిష్కార మార్గం చూపాలని కోరారు.

అంజన్న హుండీ కానుకల లెక్కింపు

చక్రాయపేట : గండిలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో సోమవారం స్వామి వారి హుండీ కానుకల లెక్కింపు (పరకామణి) కార్యక్రమం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయంలో 74రోజులకుగాను స్వామి వారి 7 శాశ్వత హుండీలు లెక్కించగా.. రూ.18,77,687 నగదు, అన్నప్రసాద వితరణ హుండీ ద్వారా రూ.27,771 నగదు, బంగారు, వెండి వస్తువులు భక్తులు సమర్పించారన్నారు. అధికారులు, దేవస్థానం ఉద్యోగులు సంప్రదాయ వస్త్ర ధారణతో పరకామణి నిర్వహించామని ఎసి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సి.శివయ్య, ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి క్రిష్ణతేజ, సభ్యులు బ్రహ్మానంద రెడ్డి, చక్రాయపేట ఏపీజీ బ్యాంక్ మేనేజర్ భానుచంద్ర, సిబ్బంది, ఆర్కే వ్యాలీ పోలీసులు, మారేళ్లమడక వీఆర్వో, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు సమన్యాయం అందించాలి

ప్రొద్దుటూరు : దళితుల పట్ల ఒక న్యాయం, పెత్తందార్లకో న్యాయాన్ని అందించడం రాజ్యాంగ విరుద్ధమని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ మాదిగ పేర్కొన్నారు. ఆ మేరకు సోమవారం దళితనాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా సుధాకర్ మాదిగ మాట్లాడుతూ అధికారులు అందరిపట్ల సమన్యాయాన్ని అందించాలని సూచించారు. జూటూరు కళాక్షేత్రం సమీపంలో 14ఏళ్ల క్రితం పెద్దమ్మగుడి, పక్కన గది నిర్మించి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. గత బుధ వారం మున్సిపల్ స్థలం అని చెప్పి అధికారులు తెల్లవారుజామున బుల్డోజర్ సాయంతో ఆ గదిని పడగొట్టారన్నారు. అక్కడి వస్తువులు కనిపించకపోవడం వల్ల రూ.4లక్షలు నష్టం వాటిల్లిందన్నారు. ఆక్రమణలను తొలగించే క్రమంలో బుల్డోజర్లను వినియోగించకూడదని తీర్పు ఇచ్చినప్పటికీ మున్సిపల్ కమిషనర్ సుప్రీం కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించినట్లైందన్నారు. పట్టణ పరిధిలో చాలా చోట్ల అక్రమ కట్టడాలు ఉన్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే రాజ్యాంగం పట్ల అందరికీ నమ్మకం కలిగించినట్లు అవుతుందన్నారు. లేనిపక్షంలో న్యాయస్థానం, ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని సుధాకర్ మాదిగ హెచ్చరించారు. కార్యక్రమంలో దళిత నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ న్యాయం జరగాలి

- శాసనమండలిలో ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

గండికోట ముంపు బాధితులైన అర్హులందరికి న్యాయం జరగాలని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి శాసనమండలిలో సోమవారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గం కొండాపురం మండలం గండికోట ప్రాజెక్టులో మొదటి విడత ముంపునకు గురైన 14గ్రామాల్లో అప్పట్లో అధికారులు జరిపిన సోషియల్ ఎకనామిక్ సర్వేలో 14గ్రామాలలో నివాసమున్న వారి పేర్లు కూడా చాలావరకు మిస్ అయ్యాయన్నారు. మిస్సయిన వారందరూ తమ పేరు గెజెట్‌లో రాలేదు.. విచారించి అందులో చేర్చాలని రెవెన్యూ అధికారులకు అర్జీ పెట్టుకున్నారని తెలిపారు. ఆ మేరకు రెవెన్యూ అధికారులు విచారించి ఆయా గ్రామాలలో ఎస్సీ, బీసీ, ఓసి, పేదవారు సుమారు 600 మంది ఉన్నారని గుర్తించారని తెలిపారు. ఈ నివేదికను రెవెన్యూ అధికారులు ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చినా కూడా సమస్య ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. రెవెన్యూ అధికారులు ఇచ్చిన రిపోర్టును పరిగణలోకి తీసుకొని ఆ ప్రకారం వారందరి పేర్లను గెజిట్‌లో చేర్చి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ వర్తింపజేయాలని స్పెషల్ మైన్స్ కింద ప్రభుత్వాన్ని కోరారు.

అసెంబ్లీలో రాజోలి ప్రస్తావన పట్ల హర్షం

ప్రజాశక్తి - ఖాజీపేట

జిల్లాలో రాజోలి ఆనకట్ట నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అసెంబ్లీ సమావేశాలలో మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రస్తావించడం పట్ల టిడిపి నాయకులు, నియోజకవర్గ రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో రాజోలి విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావనకు తీసుకొచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే రాజోలు ఆనకట్ట నిర్మాణానికి కృషి చేస్తానని నాటి ఎన్నికల సమయంలో చెప్పిన మేరకు ఆ విషయాన్ని ప్రస్తావనకు తీసుకురావడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని టిడిపి మండల సీనియర్ నాయకులు సందుల నాగశివారెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ కమిటీ మాజీ చైర్మన్ ఇట్టేం శ్రీరాములు యాదవ్, బీసీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుట్టే రాము యాదవ్ పేర్కొన్నారు. రాజోలు ఆనకట్ట నిర్మాణ విషయంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చూపుతున్న చొరవ ప్రశంసనీయమని వారు కొనియాడారు. రాజోలి నిర్మాణం సాధ్యమైతే జిల్లా సస్య శ్యామలం కావడం తథ్యమని వారు పేర్కొన్నారు. జిల్లాలో మైదుకూరు, కడప, కమలాపురం, ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలోని లక్షలాది ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఇది సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌తోనే సాకారం అవుతుందన్నారు.

కలెక్టర్‌కు చెక్కు అందజేస్తున్న బాలాజీ హైస్కూల్ విద్యార్థులు

సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.లక్ష వితరణ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ముఖ్యమంత్రి సహాయ నిధికి బాలాజీ హైస్కూల్ డైరెక్టర్ బైరెడ్డి రవీంద్రారెడ్డి రూ.లక్ష చెక్కును కలెక్టర్ చెరుకూరి శ్రీధర్‌కు అందజేశారు. స్థానిక ముద్దనూరు రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో కలెక్టర్, ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి, డిఇఒ మీనాక్షి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బాలాజీ విద్యార్థులతో కలిసి కలెక్టర్‌కు చెక్కును అందజేశారు. అనంతరం బైరెడ్డి రవీంద్రారెడ్డి మాట్లాడుతూ ఇటీవల విజయవాడలో వరదలు సంభవించి నష్టపమయారని తెలిపారు. వారికి తమ పాఠశాల వంతు సహకారంగా చెక్కు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఎఒ ప్రసాద్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని నాలుగు గ్రామాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ వీర కుమార్ తెలిపారు. మంగళవారం అయ్యవారిపల్లి, 20న చిన్న గురువలూరు, 21న చియ్యపాడు, 22న చాపాడులో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. ఆధార్ ప్రత్యేక క్యాంపులలో పేరు మార్పులు, చేర్పులు, కొత్తగా నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అన్నదాన కార్యక్రమంలో సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి

అన్నదానాలు, బండలాగుడు పోటీలు

ప్రజాశక్తి - ఖాజీపేట

కార్తీకమాసం మాసం మూడో సోమవారం సందర్భంగా శైవ క్షేత్రాలన్ని భక్తులతో కిటికిటలాడాయి. పుల్లూరు పంచాయతీలోని నాగనాధేశ్వర కోనపై స్వయంభులింగ శివుడికి ప్రత్యేక పంచామృత అభిషేకాలు నిర్వహించారు. స్వామిని దర్శించుకునేందుకు జిల్లా నుంచేకాక పరిసర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజామునే మహిళలు ఆలయానికి చేరుకొని దీపాలు వెలిగించారు. స్థానిక అగ్రహారంలోని శివాలయం, పిడబ్ల్యుడి బంగ్లా సమీపంలోని శివ భక్తేంద్ర ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. నాగ నాదేశ్వర కోన కింద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కాశినాయన ఆశ్రమం వద్ద పాల వ్యాపారస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆంజనేయ కొట్టాల గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా బండలాగుడు పోటీ నిర్వహించి బహుమతులను అందజేశారు. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు గంగవరం ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

అలరించిన కోలాటం

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని అల్లాడుపల్లె వీరభద్ర స్వామి దేవస్థాన ఆవరణలో కార్తీక మూడవ సోమవారం సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాటం భక్తులను అలరించింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కోలాటం కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సమీపంలోని కుందూ నదిలో కార్తీక స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. భద్రకాళి సమేత వీరభద్రస్వామి అన్నదాన సత్రం, సర్వజన కల్యాణ మండపం, ఆర్యవైశ్య కల్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆలయ ఇఒ మారుతి ప్రసాద్ భక్తులకు ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పెరుగు వీర నారాయణ యాదవ్, వెంకటేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.